PRGI Reg No. TGTEL/25/A0555
https://www.youtube.com/@PrabhathaSuryuduNews
https://www.facebook.com/prabhathasuryudu

# ప్రభాత సూర్యుడు

నిజం దాగదు.. వార్త ఆగదు
జాతీయ తెలుగు దినపత్రిక
www.prabhathasuryudu.com

తెలంగాణ | సంపుటి : 01 | సంచిక :151 | పేజీలు : 8 | వెల రూ.5 | బుధవారం. 17.06.2026
ఎడిటర్ : చెరుకు ఉపేందర్
Published From Rangareddy
Circulated by All Districts of Telangana and Andhra Pradesh

WANTED
ప్రభాత సూర్యుడు
www.prabhathasuryudu.com
రిపోర్టర్స్ కావలెను
తెలుగు పత్రికారంగ చరిత్రలో ఒక కొత్త ఒరవడికి శ్రీకారం చుట్టి సమకాలీన అంశాలను సంక్షిప్తంగా అందిస్తూ... ప్రజాధరణ పొందుతున్న ప్రభాత సూర్యుడు జాతీయ దిన పత్రికలో పనిచేసేందుకు జిల్లా ఇన్‌ఛార్జీలు, నియోజకవర్గాలు, మండలాల వారీగా రిపోర్టర్లు కావలెను.
కనీస విద్యార్హత, సమకాలీన సమస్యలపై అవగాహన.. తెలుగు భాషపై ప్రావీణ్యం కలిగిన అభ్యర్థులు సంప్రదించగలరు. అనుభవం కలిగిన వారికి ప్రాధాన్యత ఇవ్వబడును
prabhathasuryudueditor@gmail.com
https://youtube.com/@PrabhathaSuryuduNews
70326 93467
WANTED REPORTERS

## నాకు సీఎం రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ అవసరం లేదు: కిషన్ రెడ్డి



న్యూఢిల్లీ, జూన్16: ప్రభాత సూర్యుడు తెలంగాణ అభివృద్ధిపై తమకు చిత్తశుద్ధి ఉందని కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి స్పష్టం చేశారు. మెట్రో అంశంలో బీజేపీపై బురదజల్లుతున్నారంటూ సీఎం రేవంత్ రెడ్డిపై ఆయన మండిపడ్డారు. మంగళవారం న్యూఢిల్లీలో మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ.. హైదరాబాద్ మెట్రో రైలు ఫేజ్-1కు కేంద్రం రూ.1250 కోట్లు ఇచ్చిందని గుర్తుచేశారు. దేశంలో మెట్రో రైలు ఫేజ్-2, 3లకు కేంద్రం ఎలా సహకరిస్తోందో.. హైదరాబాద్‌కూ అలాగే సహకారమందిస్తోందని చెప్పారు.మెట్రో రైలు ప్రాజెక్ట్ ఆపాలని తానేందుకు చెబుతానంటూ ఈ సందర్భంగా అసహనం వ్యక్తం చేశారు కిషన్‌రెడ్డి. 'నేను వద్దంటే ఎక్కడా ప్రాజెక్టులు ఆగవు. నేనెప్పుడూ తెలంగాణ ప్రయోజనాల కోసమే పని చేశాను. తెలంగాణలో కేంద్రం అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతోంది. ఒక లక్షా 75 వేల కోట్ల రూపాయలతో రహదారులను అభివృద్ధి చేస్తున్నాం. రాష్ట్ర అభివృద్ధి మా బాధ్యత' అని కిషన్ రెడ్డి పునరుద్ఘాటించారు.తనపై సీఎం రేవంత్ తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కిషన్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. రేవంత్ అనాలోచితంగా మాట్లాడుతున్నారన్న ఆయన.. తమకు రేవంత్‌రెడ్డి సర్టిఫికెట్ ఏమీ అవసరం లేదన్నారు. అభివృద్ధి అంశంలో తమకు పాఠాలు నేర్పాల్సిన అవసరం లేదని కాంగ్రెస్ నేతలకు సూచించారు. తాను సీఎం రేవంత్‌కు కాదని.. ప్రజలకు జవాబుదారీని అని కేంద్ర మంత్రి స్పష్టం చేశారు.తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం తాను పోరాటం చేశానని కిషన్ రెడ్డి గుర్తు చేశారు. ఢిల్లీలో రెండుసార్లు ధర్నా చేశానన్నారు. బిల్లు ఆమోదం పొందాకే ఆమరణ దీక్షను విరమించానని వివరించారు. రైల్వే స్టేషన్ల అభివృద్ధి కోసం నాడు కేసీఆర్.. ఇప్పుడు సీఎం రేవంత్‌రెడ్డికి లేఖలు రాశానని తెలిపారు. రేవంత్ కోరితేనే తాను అభివృద్ధి పనులు చేపట్టలేదన్నారు. మెట్రో విస్తరణ కోసం చురుగ్గా పనిచేయాలని.. గతంలోనే సీఎం రేవంత్‌కు లేఖ రాసిన విషయాన్ని ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి ప్రస్తావించారు. రేవంత్ అనుకుంటేనో.. తాను అడ్డుకుంటేనో ప్రాజెక్టులు ఆగవని చెప్పుకొచ్చారు. కాంగ్రెస్ పార్టీ అలా చేస్తుందేమో.. కానీ బీజేపీ అలా కాదని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు.

## బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లు అందుబాటులో ఉంచాలి: సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్, జూన్ 16 ప్రభాత సూర్యుడు ధాన్యం దిగుబడిపైన వ్యవసాయ శాఖకు సంపూర్ణ అవగాహన ఉండాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సూచించారు. రైతు వేదికలో విత్తనాలు అందుబాటులో ఉంచాలని మార్గనిర్దేశం చేశారు. సన్నవడ్లు పండించే రైతుల డేటా సేకరించాలని ఆదేశించారు. మంగళవారం హైదరాబాద్ ఎంసీ ఆర్‌హెచ్‌ఆర్డీ బోధి పెవిలియన్‌లో వ్యవసాయ శాఖపై సీఎం రేవంత్‌రెడ్డి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారులకు పలు కీలక అంశాలపై సీఎం దిశానిర్దేశం చేశారు. బోనస్ ఇచ్చే 7 రకాల సన్న వడ్లను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు. 7 రకాల సన్న వడ్లను సబ్సిడీపైన ఇవ్వాలని మార్గనిర్దేశం చేశారు. భద్రాద్రి కొత్తగూడం దమ్మపేట మండలంలో ప్రారంభించిన పైలెట్ ప్రాజెక్ట్‌ను మరింతగా వినియోగించుకోవాలని సూచించారు.

**వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింత పెంచుకోవాలి..**

వ్యవసాయ శాఖలో సాంకేతికతను మరింతగా పెంచుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి దిశానిర్దేశం చేశారు. ఏఐని మరింతగా వినియోగించాలని నిర్దేశించారు. అగ్రికల్చర్ యూనివర్సిటీని నోడల్ ఏజెన్సీగా పెట్టుకొని సాంకేతికతను పెంచుకోవాలని సూచించారు. సీడ్స్ నుంచి కొనుగోలు వరకు వ్యవసాయ శాఖ, సివిల్ సప్లయిస్, అగ్రికల్చర్ యూనివర్సిటీ సమన్వయంతో పనిచేయాలని సూచించారు. మార్క్‌ఫెడ్ నష్టాలను తగ్గించుకునే ప్రయత్నాలు చేయాలని పేర్కొన్నారు. ఆయిల్ ఫెడ్‌ను బలోపేతం చేసుకోవాలని తెలిపారు. అన్ని వ్యవసాయ మందులకు సంబంధించి ఓ యాప్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. యాప్ ద్వారా బుక్ చేసుకునే యూరియాను రైతు వేదిక ద్వారా పంపిణీ చేయాలని అన్నారు. జిల్లా అదనపు కలెక్టర్‌కు యూరియా పంపిణీ బాధ్యతను అప్పగించాలని ఆదేశించారు. యూరియా, ఇతర ఎరువుల కేటాయింపులపై ఎప్పటికప్పుడూ కేంద్రప్రభుత్వానికి లేఖలు రాయాలని ఆదేశించారు.

**కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలి..**

రామగుండం ఎరువుల కర్మాగారంలో ఉత్పత్తి అయిన ఎరువులు మొత్తం తెలంగాణకే ఇచ్చేలా కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. ఎరువుల పరిస్థితిపైన అన్ని పార్టీల ఎంపీలతో ఓ సమావేశం నిర్వహించి పరిస్థితిని వివరించాలని సీఎం పేర్కొన్నారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్ బాబు, రాజ్యసభ సభ్యుడు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి, వ్యవసాయ శాఖ కార్యదర్శి సురేంద్ర మోహన్, పౌర సరఫరాల కమిషనర్ స్టీఫెన్ రవీంద్ర, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, ప్రణాళిక శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.



## ఇంటి నుంచే యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యం: మంత్రి తుమ్మల

కామారెడ్డి, జూన్16: ప్రభాత సూర్యుడు రైతులకు పారదర్శకంగా యూరియా పంపిణీ చేస్తామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు. మంగళవారం కామారెడ్డి జిల్లా ఎల్లారెడ్డిలో మంత్రి మాట్లాడుతూ.. క్యూ లైన్లు అవసరం లేకుండా ఇంటి నుంచే యూరియా బుకింగ్ చేసుకునే సౌకర్యాన్ని రైతులకు కల్పిస్తామన్నారు. ఫర్టిలైజర్ యాప్ ద్వారా ఇప్పటికే 4.06 లక్షల మంది రైతులు బుకింగ్ చేసుకున్నారని వివరించారు.



మొత్తం13.22 లక్షల యూరియా బస్తాల బుకింగ్ చేసుకుంటే.. 84.6 శాతం పంపిణీ పూర్తి చేశామని తెలిపారు. రాష్ట్రంలో 90.22 లక్షల యూరియా బస్తాల భారీ నిల్వలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. రైతుల సూచనలతో ఫర్టిలైజర్ యాప్‌లో నిరంతర మార్పులు చేస్తున్నట్లు చెప్పారు.స్మార్ట్ ఫోన్ లేని రైతులకు టోల్ ఫ్రీ ద్వారా యూరియా బుకింగ్ చేసుకునే అవకాశాన్ని కల్పించామని తెలంగాణ వ్యవసాయ శాఖ మంత్రి పేర్కొన్నారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఈ టోల్ ఫ్రీ సేవలు అందుబాటులో ఉంటాయన్నారు. ఈ యాప్ వినియోగంలో నిజామాబాద్ జిల్లా రైతులు రాష్ట్రంలో ముందంజలో ఉన్నారని ప్రశంసించారు. యూరియా బ్లాక్ మార్కెటింగ్, అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకే ఈ డిజిటల్ విధానం అమల్లోకి తీసుకొచ్చినట్లు వివరించారు. నిజమైన రైతులకు మాత్రమే ఎరువులు అందేలా ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు.అంతర్జాతీయ పరిస్థితుల ప్రభావం ఉన్నా యూరియా కొరత రానివ్వమని రైతులకు ఈ సందర్భంగా మంత్రి తుమ్మల భరోసా కల్పించారు. పెద్ద రైతులు ఆందోళన చెంద వద్దని.. అందరికీ సమానంగా ఎరువుల పంపిణీ చేస్తామన్నారు. అధిక యూరియా వినియోగం భూసారానికి హానికరం అని రైతులను ఆయన హెచ్చరించారు. ఎల్‌నినో ప్రభావంతో ఈ ఏడాది తక్కువ వర్షాలు వచ్చే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో అప్రమత్తంగా ఉండాలని రైతులకు స్పష్టం చేశారు. వర్షాభావ పరిస్థితుల్లో ప్రత్యామ్నాయ పంటల సాగుపై దృష్టి పెట్టాలంటూ రైతులకు మంత్రి తుమ్మల సూచించారు. అధిక నీటి అవసరం ఉన్న వరికి బదులు ఆయిల్ పామ్ వంటి లాభసాటి పంటల వైపు వెళ్లాలని రైతులకు స్పష్టం చేశారు. ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో రైతాంగానికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందని రైతులకు మంత్రి తుమ్మల నాగేశ్వరరావు భరోసా కల్పించారు.

## పరపతిలేని.. ప్రాంతీయం!



### లోకల్ పార్టీలకు కష్టకాలం

- నానాటికీ స్థానిక పట్టు కోల్పోతున్న పార్టీలు
- అధికారంలో ఉంటే జోష్.. లేకుంటే మటాష్
- మనగడ కోసం జాతీయ పార్టీలతో తప్పని పొత్తులు

ఒక్క ఓటమి వస్తే.. అంతా తారుమారు

అపసోపాలు పడుతున్న ఆప్, టీఎంసీ, అకాలీదల్

రెబల్స్ గండంలో బీఎస్పీ, శివసేన, ఏజీపీ, బిజు జనతా దళ్, ఎన్సీపీ

భారత దేశం అంటేనే భిన్న ప్రాంతాలు.. భిన్న మతాలు.. భిన్న ఆచారాలు.. అందుకే ప్రజల ఆకాంక్షలకు తగిన విధంగా ఆయా చోట్ల ప్రాంతీయ పార్టీలు వచ్చాయి. దేశానికి స్వాతంత్ర్యం 1947లో వస్తే 1952లో తొలిసారి సార్వత్రిక ఎన్నికలు జరిగాయి. మరో పదేళ్లకు దేశంలో ప్రాంతీయ పార్టీలు వచ్చాయి. అంటే వాటిని ప్రజల ఆకాంక్షగానే చూడాలని రాజకీయ పరిశీలకులు అంటున్నారు. జాతీయ స్థాయిలో సమాఖ్యగా కేంద్ర ప్రభుత్వం ఉన్నా.. రాష్ట్రాల్లో ప్రజల మనోభావాలకు తగినట్లుగా ప్రాంతీయ పార్టీలు ఏర్పాటు కావడం సహేతుకమే అన్న వాదన కూడా ఉంది. అయితే.. ఇప్పటికి ఆరున్నర దశాబ్దాల క్రితం ఏర్పాటు అయిన ప్రాంతీయ పార్టీలు ఇపుడు క్రమంగా మనుగడ కోల్పోతున్నాయని వర్తమానంలో సాగుతున్న పరిణామాలు రుజువు చేస్తున్నాయి.దేశంలో ఒకప్పుడు ప్రాంతీయ పార్టీల హవా ఎలా ఉండేదంటే కేంద్రంలో ప్రభుత్వాల ఏర్పాటులో అవి కీలకమైన పాత్ర పోషించేవి. తమ బలాన్ని ఇచ్చి ప్రభుత్వాన్ని నిలబెట్టేవి. ఒక విధంగా చెప్పాలంటే పాతిక నుంచి ముప్పయికి పైగా ప్రాంతీయ పార్టీలు దేశంలో కనిపించేవి. అవన్నీ ఆయా స్థానిక పరిస్థితులకు అనుగుణంగా ఏర్పడి బలమైన వాణిని వినిపించేవి. కానీ, కాలక్రమేణ ప్రాంతీయ పార్టీలు పట్టు కోల్పోతున్నాయి. రాష్ట్రాలనే కాదు ఢిల్లీ కోటను సైతం శాసించిన ప్రాంతీయ పార్టీలు ఇపుడు దైన్య స్థితిలో ఉన్నాయి. ఒకే ఒక్క ఓటమి ప్రాంతీయ పార్టీల మనుగడనే ప్రశ్నార్థకం చేస్తోంది.




ప్రభాత సూర్యుడు

### కేంద్రంతో సఖ్యతగా ఉంటేనే మనుగడ..

ఇపుడున్న పరిస్థితులను చూసుకుంటే ప్రాంతీయ పార్టీల మనుగడ పూర్తిగా ప్రశ్నార్థకమే కాదు గడ్డు కాలం దాపురించిందనే విశ్లేషణలు ఉన్నాయి. స్థానిక అంశాలను ప్రభావితం చేస్తూ ప్రజల మనోభావాలకు అనుగుణంగా పుట్టుకొచ్చిన ప్రాంతీయ పార్టీలు ఎందుకు దెబ్బ తింటున్నాయన్నది కూడా సమగ్రంగా పరిశీలించాల్సిన అవసరం ఉందని పరిశీలకులు అంటున్నారు. దానికి అనేక రాజకీయ, సామాజిక, ఆర్థిక కారణాలు కనిపిస్తున్నాయి. ప్రాంతీయ పార్టీలపై కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీలు చూపిస్తున్న వివక్ష కారణంగా ఇబ్బందులు ఎదురవుతున్నట్లు తెలుస్తోంది. కొన్నిచోట్ల ప్రాంతీయ పార్టీలు అధికారంలో ఉంటూ కూడా తన సొంత రాష్ట్రాలకు ఏమీ చేయలేని నిస్సహాయ స్థితిలో అసంతృప్తిని మూటకట్టుకుంటున్నాయి. ఫలితంగా ఎన్నికల్లో దెబ్బ తింటున్నాయనే వాదనలు వినిపిస్తున్నాయి. ఇక తప్పని పరిస్థితులలో కేంద్రంతో సఖ్యతతో ఉన్న పార్టీలకే మనుగడ ఉందన్నది నేటి పరిస్థితులు తేటతెల్లం చేస్తున్నాయి.

### కమ్యూనిస్టు పార్టీలదీ అదే తీరు..

దేశంలో చూస్తే యూపీలో బీఎస్పీ, పంజాబ్‌లో అకాలీదళ్, ఢిల్లీలో ఆప్, పశ్చిమ బెంగాల్‌లో తృణమూల్ కాంగ్రెస్, అస్సాంలో ఏజీపీ ఇలా ప్రాంతీయ పార్టీలు కుప్ప కూలిన ఉదంతాలు కనిపిస్తున్నాయి. అంతేకాదు మహారాష్ట్రలో బలంగా ఉంటూ ఆరు దశాబ్దాల చరిత్ర కలిగిన శివసేన కూడా చీలిపోయింది. అలాగే శరద్ పవార్ నాయకత్వంలోని ఎన్సీపీలోనూ భారీ చీలికలు వచ్చాయి. ఇక ఒడిశాలో 15 ఏళ్లకు పైగా పాలించిన బిజు జనతా దళ్ పార్టీ ఒక్క ఓటమితో ప్రస్తుతం కనుమరుగయ్యే స్థితికి చేరింది. ఏపీలో వైసీపీ అలాగే.. తెలంగాణలో బీఆర్ఎస్ అధికారం పోగానే పార్టీ నుంచి కీలక నేతలు జంప్ చేస్తున్న పరిస్థితిని గమనించవచ్చు. అంతే కాదు ప్రజల్లో వచ్చిన సామాజిక భావజాల మార్పులతో సీపీఐ, సీపీఎం కూడా కనుమరుగు అవుతున్న ధోరణులు రాజకీయాల్లో కనిపిస్తున్నాయి.

# వైద్యులు, సిబ్బంది సమయపాలనతో బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలి

## నూతన ఆసుపత్రి అందుబాటుతో ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు



ఖమ్మం/వైరా, జూన్ 16 ప్రభాత సూర్యుడు. ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాల్లో వైద్యులు, సిబ్బంది అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ తెలిపారు. మంగళవారం వైరా నియోజకవర్గంలో జిల్లా కలెక్టర్ పర్యటించారు. వైరా పట్టణంలోని ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలోని క్యాజువాలిటీ, లేబర్ రూమ్, ఎమర్జెన్సీ వార్డ్, ఓపి రూమ్, ల్యాబ్, అందుబాటులో ఉన్న వైద్య సదుపాయాలు, రోగులకు అందుతున్న సేవలు, మందుల నిల్వలు, సిబ్బంది హాజరు తదితర అంశాలను పరిశీలిస్తూ రోగులతో మాట్లాడి ఆసుపత్రిలో అందుతున్న సేవల వివరాలను ఆరా తీశారు. రోగులకు అందుతున్న వైద్య సేవలు, సిబ్బంది పనితీరు, రోజువారీ కేసుల వివరాలు, ముఖ్యమైన రిజిస్టర్లు, నెలవారీ నివేదికలను, ఔషధాల లభ్యత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించి, సేవలు మరింత నాణ్యంగా అందేలా వైద్య అధికారులు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూ వైద్యులు, సిబ్బంది సకాలంలో అందుబాటులో ఉంటూ ప్రజలకు మెరుగైన వైద్య చికిత్స అందిస్తే ఎక్కువ మంది రోగులు ప్రభుత్వ ఆసుపత్రికి వస్తారని తెలిపారు. ఆసుపత్రిలో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించాలని, అనవసరపు సి-సెక్షన్ ఆపరేషన్ చేయవద్దని అన్నారు. వార్డ్ లో కేసు షీట్ లను పరిశీలిస్తూ రోగులకు అవసరమైన ఔషధాల లభ్యతపై ప్రత్యేకంగా విచారించి, అన్ని రకాల అవసరమైన మందులను తగిన స్థాయి లో నిల్వ ఉంచాలని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను శుభ్రంగా ఉంచి, రోగులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించాలని అన్నారు. అంతకు ముందు వైరా మండలం కేంద్రంలో నూతనంగా రూ. 37.50 కోట్ల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న 100 పడకల ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ భవన నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గుర్తించిన ప్రాధాన్యత పనులు త్వరితగతిన నాణ్యత తో పూర్తి చేయాలని, జిల్లా యంత్రాంగం పనుల పూర్తిలో సమన్వయం సహకారం అందించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రభుత్వం వైద్య రంగాల అభివృద్ధిని అత్యంత ప్రాధాన్యంగా తీసుకుని ముందుకు సాగుతున్నదని తెలిపారు. పట్టణంతో పాటు గ్రామీణ ప్రాంత ప్రజలకు నాణ్యమైన, మెరుగైన వైద్య సేవలు అందుబాటులోకి తీసుకురావడమే ప్రభుత్వ ముఖ్య లక్ష్యమని అన్నారు. పనుల నాణ్యతపై ఎటువంటి రాజీ ఉండకూడదని, ప్రతి దశలో నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణాలు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. పనుల్లో ఆలస్యం లేకుండా ముందస్తు ప్రణాళికతో అవసరమైన వనరులు సమకూర్చుకుని, నిర్ణీత గడువులోపే పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట డిసిహెచ్ఎస్ డా.రాజశేఖర్ గౌడ్, సంబంధిత అధికారులు, వైద్య సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# ఇష్టపడి చదివితేనే విజయాలు సొంతం: ఎమ్మెల్సీ మల్క కొమరయ్య

**– ప్రతిభకు పట్టం కట్టిన 'ఎక్సలెన్స్ అవార్డ్స్-2026'**
**– ఇంటర్‌లో రాణించిన 300 మంది విద్యార్థులకు ఘన సన్మానం**

రంగారెడ్డి -- ప్రభాత సూర్యుడుఇంటర్మీడియట్ ఫలితాల్లో అత్యుత్తమ



ప్రతిభ కనబర్చిన విద్యార్థులను ప్రోత్సహించేందుకు తెలంగాణ పీపుల్స్ వాయిస్ ఆధ్వర్యంలో అబ్దుల్లాపూర్ మెట్ కుంట్లూరులోని పల్లవి ఇంజనీరింగ్ కాలేజీలో "ఎక్సలెన్స్ అవార్డ్స్-2026" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యాప్తంగా ఎంపికైన సుమారు 300 మంది విద్యార్థులకు మెడల్స్, ప్రశంసా పత్రాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపాధ్యాయ ఎమ్మెల్సీ, పల్లవి గ్రూప్ ఆఫ్ ఎడ్యుకేషన్స్ ఛైర్మన్ మల్క కొమరయ్య మాట్లాడుతూ.. విద్యార్థుల జీవితంలో ఇంటర్మీడియట్ దశ ఎంతో కీలకమైందన్నారు. ఈ దశలో సాధించిన ప్రతిభ భవిష్యత్ విజయాలకు బలమైన పునాదిగా నిలుస్తుందని పేర్కొన్నారు.



విద్యార్థులు పెద్ద లక్ష్యాలను నిర్దేశించుకుని అంకితభావంతో ముందుకు సాగాలని సూచించారు. పద్మశ్రీ అవార్డు గ్రహీత వై. వెంకటేశ్వర్ రావు మాట్లాడుతూ.. క్రమశిక్షణ, పట్టుదల విజయానికి మూల సూత్రాలని తెలిపారు. ప్రముఖ మోటివేషనల్ స్పీకర్ ఆకెళ్ల రాఘవేంద్ర యువత సమయాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాల సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా విద్యార్థులతో పాటు వారిని ప్రోత్సహించిన తల్లిదండ్రులు, ఉత్తమ ఫలితాలు సాధించిన అధ్యాపకులు, కళాశాల ప్రిన్సిపాల్స్‌ను కూడా ఘనంగా సన్మానించారు.

కార్యక్రమంలో తెలంగాణ పీపుల్స్ వాయిస్ అధ్యక్షుడు కాలం మధుసూధన్ రెడ్డి, విద్యారంగ నిపుణులు, కళాశాల యాజమాన్య ప్రతినిధులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# పటాన్ చెరువు పోలీస్ స్టేషన్ పరిధిలో వృద్ధురాలి హత్యను ఛేదించిన పోలీసులు




జూన్ 16 ప్రభాత సూర్యుడు సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు పోలీస్ స్టేషన్ పరిధి ఇంద్రేశం గ్రామ శివారులో వృద్ధురాలికిడం చేసి హత్య చేసిన ఘటన కలకలం రేపింది పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బంద్రోల్ల గౌరమ్మ 70 సంవత్సరాలు ఈ నెల 13న దృశ్యం కాగా 14న పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేశారు. సీసీ కెమెరా ఆధారంగా దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులు వడ్డే యాదయ్య, వడ్డే నరసమ్మను అరెస్టు చేశారు ఘటన స్థలంలో మృతదేహాన్ని పరిశీలించి కేసును దర్యాప్తు చేయగా ఇద్దరు వ్యక్తులు ఒక పురుషుడు ఒక మహిళ కలిసి రాతిబండపై తీసుకెళ్లినట్లు సీసీటీవీ ఫుటేజ్ ద్వారా గుర్తించామని పోలీసులు తెలిపారు నిందితులు చిట్కాలు గ్రామ వాసిగా గుర్తించామన్నారు. వృద్ధురాలి వద్ద ఉన్న బంగారు ఆభరణాల కోసమే హత్య జరిగినట్లు ప్రాథమిక దర్యాప్తుల్లో తేలేదని పోలీసులు వెల్లడించారు. ఇంకా పూర్తి వివరాలు త్వరలో వెల్లడిస్తామని తెలిపారు.

# నీట్ పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి

**దివ్యాంగ అభ్యర్థులకు ప్రత్యేక సౌకర్యాలు కల్పించాలి: విజయేందర్ రెడ్డి**

మేడ్చల్ మల్కాజ్గిరి జూన్ 16 ప్రభాత సూర్యుడు జూన్ 21న నిర్వహించనున్న నీట్ (నేషనల్ ఎలిజిబిలిటీ కమ్ ఎంట్రన్స్ టెస్ట్) పరీక్షను ప్రశాంతంగా, పారదర్శకంగా, ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్ రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు.




మంగళవారం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో నీట్ పరీక్ష నిర్వహణపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 12 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ పరీక్షకు జిల్లాలోని 3,311 మంది అభ్యర్థులు హాజరు కానున్నారని పేర్కొన్నారు. పరీక్ష రాసే అభ్యర్థులు నిర్ణీత సమయానికి ముందుగానే కేంద్రాలకు చేరుకోవాలని సూచించిన అదనపు కలెక్టర్, హాల్‌టికెట్‌లో పేర్కొన్న నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని స్పష్టం చేశారు. పరీక్షా కేంద్రాల వద్ద తాగునీరు, విద్యుత్, ఇతర మౌలిక సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. కేంద్రాల వద్ద పటిష్ట పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయడంతో పాటు సీసీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ ఉండేలా చూడాలని సూచించారు. వైద్య శాఖ అధికారులు ప్రతి కేంద్రంలో మెడికల్ కిట్‌లు, అంబులెన్స్ సౌకర్యం సిద్ధంగా ఉంచాలని, విద్యుత్ శాఖ అధికారులు నిరంతరాయ విద్యుత్ సరఫరా కల్పించాలని ఆదేశించారు. దివ్యాంగ అభ్యర్థుల కోసం వీల్‌చైర్లు తదితర అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా జిల్లా మహిళా, శిశు సంక్షేమ శాఖ అధికారులకు సూచనలు జారీ చేశారు. సమావేశంలో ఆర్డీఓలు వెంకట్ రెడ్డి, శ్యాంప్రకాష్‌తో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# శానిటేషన్ పనుల నిర్లక్ష్యంపై కలెక్టర్ ఆగ్రహం.

సింగరేణి/ఖమ్మం జూన్ 16 ప్రభాత సూర్యుడుఖమ్మం జిల్లా,సింగరేణి మండల పరిధిలోని విశ్వనాథపల్లి ప్రభుత్వ పాఠశాలను జిల్లా కలెక్టర్ దివాకర్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలలోని మౌలిక వసతులు, తాగునీటి సౌకర్యాలు, పారిశుద్ధ్య నిర్వహణను క్షుణ్ణంగా పరిశీలించారు. తనిఖీ సందర్భంగా పాఠశాల ఆవరణలో కుళాయిల ద్వారా నీరు వృథాగా పోతుండడం, మరుగుదొడ్ల పరిశుభ్రత సరిగా లేకపోవడం, శానిటేషన్ పనుల్లో నిర్లక్ష్యం కనిపించడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల నిర్వహణ, మరమ్మతులు, పారిశుద్ధ్య పనుల కోసం ప్రభుత్వం ప్రతి నెలా నిధులు కేటాయిస్తున్నప్పటికీ వాటిని సమర్థవంతంగా వినియోగించడంలో నిర్లక్ష్యం వహించడం తగదన్నారు. విద్యార్థులకు పరిశుభ్రమైన, సురక్షితమైన వాతావరణం కల్పించడం అధికారుల బాధ్యత అని పేర్కొన్నారు. పాఠశాలల్లో మౌలిక వసతుల నిర్వహణ, పరిశుభ్రత విషయంలో ఎలాంటి అలసత్వం సహించబోమని హెచ్చరించారు. భవిష్యత్తులో ఇలాంటి నిర్లక్ష్యం పునరావృతమైతే సంబంధిత అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. పాఠశాలల నిర్వహణపై ఫిర్యాదులు అందిన వెంటనే విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# పటాన్ చెరువు: రూ.250 కోట్ల నిధులు కేటాయించాలని ఎమ్మెల్యే విజ్ఞప్తి

జూన్ (16) ప్రభాత సూర్యుడు అమీన్పూర్ పటాన్ చెరువు సర్కిల్ ల పరిధిలో చేపట్టనున్న అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల కేటాయింపు పై చర్యలు కొనసాగుతున్నాయని, పటాన్ చెరువు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు! రెండు సర్కిళ్లకు సంబంధించిన రూ. 250 కోట్ల నిధులను ఆయా డివిజన్ల అభివృద్ధి పనులకు ఉపయోగించేందుకు ఇప్పటికే సైబరాబాద్ మున్సిపల్ కమిషనర్ కు విన్నపించినట్లు ఓ ప్రకటనలో ఆయన వెల్లడించారు

# నిరుపేద, అనాథ పిల్లలకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య

## 10 ఖాళీ సీట్లకు దరఖాస్తుల ఆహ్వానం



మణుగూరు, జూన్ 16, ప్రభాత సూర్యుడుమణుగూరు మండల పరిధిలోని ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్యా పథకం కింద చదువుకుంటున్న విద్యార్థులలో ఈ విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తి చేసి ఉత్తీర్ణులైన వారి స్థానంలో కొత్త విద్యార్థుల చేరికకు అవకాశం కల్పిస్తున్నట్లు సామాజిక కార్యకర్త కర్నె రవి తెలిపారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న 10 ఉచిత సీట్ల భర్తీకి అర్హులైన నిరుపేద, అనాథ మరియు వెనుకబడిన కుటుంబాలకు చెందిన విద్యార్థుల నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వెల్లడించారు. మణుగూరు మండలంలోని వివిధ ప్రైవేట్ పాఠశాలల్లో ప్రస్తుతం 79 మంది విద్యార్థులు ఈ ఉచిత విద్యా పథకం ద్వారా నాణ్యమైన విద్యను అభ్యసిస్తున్నారు. ప్రతి సంవత్సరం పదో తరగతి పూర్తి చేసి బయటకు వెళ్లే విద్యార్థుల స్థానాల్లో కొత్త అర్హులైన విద్యార్థులను ఎంపిక చేసే విధానం అమలులో ఉంది.

**అర్హులెవరు?**

అత్యంత నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు ఒంటరి తల్లి లేదా తండ్రి సంరక్షణలో ఉన్న విద్యార్థులు దివ్యాంగుల పిల్లలు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు చెందిన విద్యార్థులు దరఖాస్తు విధానంఅర్హులైన విద్యార్థుల తల్లిదండ్రులు లేదా సంరక్షకులు లిఖితపూర్వక దరఖాస్తుతో పాటు సంబంధిత ధ్రువీకరణ పత్రాలు జతచేసి మణుగూరు మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో సమర్పించవలసి ఉంటుంది. అందిన దరఖాస్తులను పరిశీలించి అర్హత, ఆర్థిక పరిస్థితి మరియు నిబంధనల ప్రకారం విద్యార్థులను ఎంపిక చేస్తారు.

**సామాజిక కార్యకర్త కర్నె రవి పిలుపు**

"ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఏ ఒక్క బాలుడు లేదా బాలిక కూడా విద్యకు దూరం కాకూడదు. ప్రైవేట్ పాఠశాలల్లో లభించే ఈ ఉచిత విద్యా అవకాశం పేద విద్యార్థుల జీవితాలను మార్చగలదు. ముఖ్యంగా తల్లిదండ్రులు లేని అనాథ పిల్లలు, అత్యంత నిరుపేద కుటుంబాల విద్యార్థులు ఈ అవకాశాన్ని తప్పక వినియోగించుకోవాలి.

మీ పరిసర ప్రాంతాల్లో చదువుకు ఆసక్తి ఉన్నప్పటికీ ఆర్థిక ఇబ్బందులతో విద్య కొనసాగించలేని పిల్లలు ఉంటే, వారికి ఈ సమాచారం చేరవేసి ఎంఈఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకునేలా సహాయం చేయండి. సమాజంలో ప్రతి చిన్నారికి విద్య అందించడం మనందరి బాధ్యత" అని కర్నె రవి పేర్కొన్నారు.

**ప్రజలకు విజ్ఞప్తి**

మణుగూరు మండల ప్రజలు ఈ సమాచారాన్ని విస్తృతంగా పంచుకోవాలని, అర్హులైన నిరుపేద మరియు అనాథ పిల్లలకు ఈ అవకాశాన్ని అందించేందుకు సహకరించాలని కోరారు. ఆలస్యం చేయకుండా దరఖాస్తులు సమర్పించి ఉచిత విద్యా అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.

**దరఖాస్తుల సమర్పణ స్థలం:**

మండల విద్యాశాఖాధికారి కార్యాలయం, మణుగూరు.

**గమనిక:**

దరఖాస్తుదారులు ఆదాయ ధ్రువీకరణ పత్రం, అనాథ ధ్రువీకరణ పత్రం (వర్తిస్తే), ఆధార్ కార్డు, విద్యార్థి చదువు ధ్రువీకరణ పత్రం మరియు ఇతర సంబంధిత పత్రాలను జతచేసి దరఖాస్తు సమర్పించవలెను.

# సంగారెడ్డి:ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీలను అరికట్టాలి: ఏబీవీపీ

జూన్ (16)ప్రభాత సూర్యుడుసంగారెడ్డి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులను కల్పించాలని ప్రైవేట్ స్కూల్లో పీజుల దోపిడీలను అరికట్టాలని డిమాండ్ చేస్తూ, అఖిల భారత విద్య పరిషత్ ఆధ్వర్యంలో మంగళవారం నాడు విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఏబీవీపీ జిల్లా కన్వీనర్ రాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన మరుగుదొడ్లు, బెంచీలు, తాగునీరు వంటి వసతులను కల్పించడంతోపాటు ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని చెప్పేసి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు!

# నల్గొండ మున్సిపాలిటీలో ఫాగింగ్ కార్యక్రమం నిర్వహణ

ప్రభాత సూర్యుడు/నల్లగొండ ప్రతినిధి : జూన్ 16: దోమల నివారణ చర్యల్లో భాగంగా నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 02, 05, 30, 45 డివిజన్లలో మంగళవారం ఫాగింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని కల్పించేందుకు మున్సిపల్ అధికారులు ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు.

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకుని దోమల వ్యాప్తిని అరికట్టేందుకు నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఫాగింగ్, పారిశుద్ధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయని అధికారులు తెలిపారు. ప్రజలు తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, నిల్వ నీరు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.



ప్రభాత సూర్యుడు



# జిల్లా అధ్యక్షురాలు ఆధ్వర్యంలో స్వచ్ఛత అభియాన్ కార్యక్రమం



జూన్( 16) ప్రభాత సూర్యుడుసంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం భారతి నగర్ డివిజన్లో జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజి రెడ్డి అధ్యక్షతన భారతి నగర్ డివిజన్ అధ్యక్షురాలు రజిని ఆధ్వర్యంలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 12 ఏండ్ల సుపరిపాలన సందర్భంగాలి భారతి నగర్ డివిజన్ లో స్వచ్ఛతా అభియాన్ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అలాగే స్థానిక అంబేద్కర్ విగ్రహం దగ్గర మొక్క నాటడం జరిగింది భారతి నగర్ డివిజన్ లో ఉన్న బస్తి దవాఖాన ను సందర్శించి మెరుగైన వైద్యం అందించాలని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ చేస్తున్న అభివృద్ధి పనులు గురించి తెలియజేయడం జరిగింది ఈ కార్యక్రమం లో భారతి నగర్ డివిజన్ అధ్యక్షులు రజిని, సీనియర్ నాయకులు నందరెడ్డి, కృష్ణ మూర్తి, లక్ష్మణ్ గౌడ్ ,శరత్ రాఘవేందర్ రెడ్డి, రాజేశ్వరి ఇతర నాయకులు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది

# పాఠశాలల్లో విద్యా ప్రమాణాలు, పరిశుభ్రతకు ప్రాధాన్యం ఇవ్వాలి... జిల్లా కలెక్టర్ దివాకర్ టిఎస్

**బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించాలి**

**నాణ్యమైన బోధనతో విద్యార్థులు డ్రాపౌట్స్ లేకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలి**



ఖమ్మం/సింగరేణి, జూన్ – 16 ప్రభాత సూర్యుడుపాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారి విద్యకు దూరం కాకుండా బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాలలో చేర్పించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అన్నారు. మంగళవారం సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాల నిర్వహణ, విద్యార్థుల హాజరు, మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజన పథకం అమలు, పరిశుభ్రత తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. విద్యార్థులకు ప్రభుత్వం అందిస్తున్న ఉచిత పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తుల పంపిణీ ప్రక్రియను సమీక్షించి, ప్రతి విద్యార్థికి అన్ని సౌకర్యాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్ మాట్లాడుతూ, బడిబాట కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించి పాఠశాల వయస్సు గల ప్రతి చిన్నారిని గుర్తించి పాఠశాలల్లో నమోదు చేయాలని తెలిపారు. ఒక్క విద్యార్థి కూడా విద్యకు దూరం కాకుండా ప్రత్యేక దృష్టి సారించాలని, డ్రాపౌట్ విద్యార్థులను గుర్తించి తిరిగి పాఠశాలలకు తీసుకురావాలని సూచించారు. ఉపాధ్యాయులందరూ సమయపాలన పాటిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించి విద్యార్థులకు నాణ్యమైన బోధన అందించాలని అన్నారు. పాఠశాల వంటగది, మధ్యాహ్న భోజన పథకం అమలును పరిశీలించారు. విద్యార్థులకు అందించే ఆహారం నాణ్యతతో పాటు పరిశుభ్రత ప్రమాణాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. ఆహార పదార్థాల నిల్వ, వంట ప్రక్రియ, తాగునీటి సౌకర్యాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సంబంధిత సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్ చిన్నారులకు అందిస్తున్న పోషకాహారం, ప్రీ-స్కూల్ విద్యా కార్యక్రమాలు, ఆరోగ్య సేవల అమలుపై ఆరా తీశారు. చిన్నారుల సమగ్ర అభివృద్ధికి అంగన్వాడీ కేంద్రాలు కీలకమని, పిల్లలకు నాణ్యమైన సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాల పరిసరాల్లో పరిశుభ్రతను నిరంతరం పాటించాలని, పారిశుద్ధ్య పనులను క్రమం తప్పకుండా చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. పరిశుభ్రమైన వాతావరణం విద్యార్థుల ఆరోగ్యం, విద్యాభ్యాసానికి ఎంతో అవసరమని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సింగరేణి మండల తహసీల్దారు వెంకటేశ్వర్లు, తదితరులు ఉన్నారు.

# సబ్ స్టేషన్ కు తాళం వేసిన స్థలదాత

**పోలీసులకు పిర్యాదు చేసిన బాధిత గ్రామాల సర్పంచ్ లు**




సింగరేణి జూన్ 16 ప్రభాత సూర్యుడుసింగరేణి మండల పరిధిలోని భాగ్యనగర్ తండాలో ఏర్పాటు చేసిన విద్యుత్ సబ్ స్టేషన్ కు స్థలం దాత మంగళవారం తాళం వేసింది. భాగ్యనగర్ తండా సబ్ స్టేషన్ కు స్థలం ఇచ్చిన దాత తనకు ఉద్యోగం, పరిహారం వంటి సమస్యలు అధికారులు పట్టించుకోవటం లేదని విద్యుత్ సబ్ స్టేషన్ కు తాళం వేయటం, ప్రజాప్రతినిధులు బుజ్జగించటం పరిపాటిగా మారింది. ఈ వివాదంతో విద్యుత్ సబ్ స్టేషన్ కు తాళం వేసిన ప్రతి సారి 8 గ్రామపంచాయతీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం మరో సారి స్థల దాత అయినా లాకావత్ లక్ష్మి సబ్ స్టేషన్ కు తాళం వేసి విద్యుత్ సరఫరాను నిలిపి వేసింది.

దీంతో విద్యుత్ సబ్ స్టేషన్ కి అక్రమంగా చొరబడి విద్యుత్ సరఫరాకు అంతరాయం కల్గిస్తున్న లక్ష్మిపై భాగ్యనగర్ తండా, ఉసిరికాయలపల్లి, పొలంపల్లి, గుట్టకింది గుంపు,

అప్పాయిగూడెం సర్పంచ్ లు బానోత్ హీరాలాల్, గుగులోత్ వరలక్ష్మి, దారావత్ హేమలత, ఉండం రాఘవులు, దండు ప్రవీణ్, సబ్ స్టేషన్ ఆపరేటర్ పోలీసులకు పిర్యాదు చేశారు.

# అల్పాహార కార్యక్రమం కోసం కేంద్రీకృత వంటగది నిర్మాణానికి స్థలాల పరిశీలన

**ఆలియాబాద్, కేశవరం బీసీ ప్రీమెట్రిక్ హాస్టళ్లను తనిఖీ చేసిన కలెక్టర్**





మేడ్చల్ మల్కాజ్గిరి జూన్ 16 ప్రభాత సూర్యుడుప్రభుత్వ పాఠశాలల్లో ప్రభుత్వం అమలు చేస్తున్న అల్పాహార కార్యక్రమాన్ని జిల్లావ్యాప్తంగా సమర్థవంతంగా నిర్వహించేందుకు కేంద్రీకృత వంటగది (సెంట్రలైజ్డ్ కిచెన్) నిర్మాణానికి అనువైన స్థలాల గుర్తింపులో భాగంగా జిల్లా కలెక్టర్ మను చౌదరి మంగళవారం ఆలియాబాద్, కేశవరం గ్రామాల్లోని మూసివేసిన బీసీ ప్రీమెట్రిక్ హాస్టళ్లను పరిశీలించారు. జిల్లాలో ఇప్పటికే 22 ప్రభుత్వ పాఠశాలలు అల్పాహార కార్యక్రమానికి ఎంపిక కావడంతో, భవిష్యత్తులో జిల్లాలోని అన్ని పాఠశాలలకు అల్పాహారం అందించే లక్ష్యంతో కేంద్రీకృత వంటగది ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ మేరకు శామీర్పేట్, మూడుచింతలపల్లి మండలాల్లో ఉన్న మూసివేసిన హాస్టళ్లను పరిశీలిస్తున్నామని చెప్పారు. ఈ సందర్భంగా హాస్టళ్లు ఎప్పటి నుంచి మూసివేయబడ్డాయి, అందుబాటులో ఉన్న స్థలం ఎంత అనే వివరాలను జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఝాన్సీరాణిని అడిగి తెలుసుకున్నారు. ఆలియాబాద్, కేశవరం హాస్టళ్ల స్థల వివరాలతో కూడిన సమగ్ర నివేదికను అందించాలని సంబంధిత తహసీల్దార్లను ఆదేశించారు. అనంతరం కేశవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించిన కలెక్టర్ విద్యార్థుల హాజరు, కొత్తగా నమోదైన అడ్మిషన్ల వివరాలను పరిశీలించారు. విద్యార్థులతో ముచ్చటిస్తూ మధ్యాహ్న భోజనం నాణ్యత, క్రీడా సదుపాయాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఫుట్బాల్, క్రికెట్ కిట్లు కావాలని కోరగా, వాటిని అందజేస్తామని కలెక్టర్ హామీ ఇచ్చారు. పర్యటనలో జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఝాన్సీరాణి, శామీర్పేట్ తహసీల్దార్ శ్రీనివాస్, మూడుచింతలపల్లి తహసీల్దార్ మహమ్మద్ ఇద్రీస్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అనంతరం అల్పాహార కార్యక్రమం నిర్వహణ బాధ్యతలు చేపట్టిన మన్న ట్రస్ట్ ప్రతినిధులతో సమావేశమైన కలెక్టర్, కార్యక్రమ నిర్వహణ విధానం, అవసరమైన సౌకర్యాలపై వివరాలు తెలుసుకుని పలు సూచనలు, సలహాలు అందించారు.



# విశాఖ ఉక్కుప్రమాదంలో చనిపోయిన కార్మికులకు కోటి రూపాయలు నష్టపరిహారం అందించాలి. టి.యు.సి.ఎ డిమాండ్.



సింగరేణి జూన్ 16 ప్రభాత సూర్యుడు. ప్రైవేటీకరణ విధానాల ఫలితమే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రమాదమని టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య అన్నారు. మం గళవారం కాంేపల్లిలో విశాఖ స్టీల్ ప్లాంట్ కార్మికుల సమా వేశంలో టి యు సి ఐ జిల్లా కార్యదర్శి జి రామయ్య మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ యాజమాన్యం సిబ్బందిని తగ్గించే పని భారం పెంచడం వల్లే ఈ ప్రమాదాలకు కారణమని వారు ఆరోపించారు. తరచూ కార్మికుల ప్రాణాలు గాలిలో కలిసిపోతున్న యాజమాన్యం రక్షణ చర్యలు తీసుకోకపోవడం దురదృష్టకరం అన్ని విమర్శించారు. అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కనీసం పర్యవేక్షణ లేకపోవడమే తరచూ ఈ ప్రమాదాలకి కారణమని వారు ఆరోపించారు. గత సంవత్సరం కాలంగా 12 మంది కార్మికుల చనిపోయినట్లు వార్తలొస్తున్న ప్రమాదాలపై ఉన్న స్థాయి కమిటీలు పర్యవేక్షణ లేకుండా కార్మికుల ప్రాణాలతో చెలగాటమాడుతున్నారని వారన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం ప్రైవేటీకరణ విధానాల కారణంగానే విశాఖ ఉక్కులో ప్రమాదం జరిగిందని వారన్నారు. ప్రమాదంలో మృతుల కుటుంబాలకు కోటి రూపాయలు, క్షతగాతులకు 50 లక్షలు పరిహారం చెల్లించాలని ,బాధిత కుటుంబాల్లో ఒకరికి శాశ్వత ఉద్యోగం కల్పించాలని, వారి డిమాండ్ చేశారు. భద్రత ప్రమాణాలు గాలికి వదిలేలా ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడులును తక్షణమే రద్దుచేసి ప్రమాదాలు జరగకుండా భద్రత చర్యలు చేపట్టాలని కార్మిక చట్టాలను పటిష్టంగా అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. కావున కూటమి ప్రభుత్వం తక్షణమే విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణను విరమించుకోవాలని వారు సందర్భంగా డిమాండ్ చేశారు .

# బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయ నూతన ఈవోగా బ్రహ్మచారి



జూన్ 16 ప్రభాత సూర్యుడుసంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం ఐడిఏ బొంతపల్లి పరిధి వీరన్న గూడెం శ్రీ.భద్రకాళీ సహిత వీరభద్రస్వామి ఆలయ కార్యనిర్వహణ అధికారి గా బాధ్యతలు చేపట్టినా రామ బ్రహ్మచారి!ఇక్కడ విధులు నిర్వహించిన శశిధర్ చంపాపేట్ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయానికి బదిలీపై అయ్యారు.

# వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్తలు తీసుకోవాలి

**వైద్యాధికారులు మరియు ఎం ఎల్ హెచ్ పి లతోసమీక్ష సమావేశం లో ఐతీ తుకారాం రాథోడ్,జిల్లా వైద్య ఆరోగ్య అధికారి**



కొత్తగూడెం జూన్ 17 (ప్రభాత సూర్యుడు)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా. తుకారాం రాథోడ్ అధ్యక్షతన వైద్య అధికారుల సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డా. తుకారాం రాథోడ్ మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించడం ప్రతి వైద్య అధికారి ప్రధాన బాధ్యత అని తెలిపారు. ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేసి ప్రజల ఆరోగ్య సూచికలను మెరుగుపరచేందుకు కృషి చేయాలని సూచించారు. గర్భిణీ స్త్రీలకు నాణ్యమైన గర్భధారణ పూర్వ సేవలు అందించాలి. అధిక ప్రమాద గర్భిణీలను గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేయాలి. సాధారణ ప్రసవాల శాతాన్ని పెంచేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టాలి. మాతృ మరణాలు మరియు శిశు మరణాలు తగ్గించేందుకు ప్రత్యేక ప్రణాళికలు అమలు చేయాలి. తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి జననం తర్వాత వెంటనే తల్లిపాలు ఇవ్వడాన్ని ప్రోత్సహించాలి. రక్తహీనత నివారణకు చర్యలు చేపట్టాలి. సికిల్ సెల్ అనీమియా స్క్రీనింగ్ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి. జీవనశైలి వ్యాధులు అయిన మధుమేహం, రక్తపోటు, ఊబకాయం నియంత్రణకు స్క్రీనింగ్ కార్యక్రమాలు చేపట్టాలి. క్షయవ్యాధి , కుష్ఠ వ్యాధి, డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధుల నివారణకు చర్యలు చేపట్టాలి. ప్రతి శుక్రవారం డ్రై డే నిర్వహించి దోమల నివారణ చర్యలను కట్టుదిట్టం చేయాలి. యాంటీ లార్వల్ ఆపరేషన్లు నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి. పాఠశాలలు, కళాశాలలు, హాస్టళ్లలో ఆరోగ్య శిబిరాలు నిర్వహించాలి. నూ౦ టీకా, పల్స్ పోలియో, స్టాప్ డయేరియా కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేయాలి. సమతుల ఆహారం, శారీరక వ్యాయామం, యోగా వంటి ఆరోగ్యకర జీవనశైలిని ప్రోత్సహించాలి. ఆరోగ్య కేంద్రాల్లో రికార్డులు, రిజిస్టర్లు మరియు నివేదికలను సక్రమంగా నిర్వహించాలి. ప్రజలకు ఆరోగ్య విద్య అందించేందుకు ×జుజ, దీజజ కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించాలి. అత్యవసర వైద్య సేవలు అందించేందుకు అన్ని ఆరోగ్య కేంద్రాలు సిద్ధంగా ఉండాలని సూచించారు. అదేవిధంగా, వైద్య అధికారులు తమ పరిధిలోని గ్రామాలను తరచుగా సందర్శించి ఆరోగ్య కార్యక్రమాల అమలును పర్యవేక్షించాలని, విధుల పట్ల నిర్లక్ష్యం వహించకుండా ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లాలోని యూనియన్ నాయకులతో సమావేశం నిర్వహించి సిబ్బంది తక్కువగా ఉన్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో భర్తీపై ప్రణాళికను తయారు చేయుట కొరకు గతంలో జనరల్ ట్రాన్స్ఫర్లలో సబ్ సెంటర్లు ఇవ్వని 54 మంది ఏఎన్ఎంలకు ఈనెల 18వ తారీకున కమిషనర్ గారి ఆదేశానుసారం డిప్యూటీ డిఎం హెచ్ఓ ఆఫీస్, కొత్తగూడెం నందు కౌన్సిలింగ్ నిర్వహించబడును అని తెలియజేశారు.

# ఎల్లాపురం గ్రామస్థులకు ఇందిరమ్మ ఇళ్ళు, ఇంటి స్థలం ఇచ్చి తీరుతా : ఎమ్మెల్యే పాయం హామీ



పినపాక జూన్ 16,ప్రభాత సూర్యుడు పినపాక మండలంలోని పోట్లపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని ఎల్లా పురం గ్రామస్థులు తమ సమస్యలు పై ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ను కలిశారు. గత కొన్నేళ్లుగా ప్రమాదకరంగా మారిన పెద్ద వాగు పక్కన ఉంటూ బిక్కుబిక్కుమంటూ గడుపుతున్నామని, ఏ క్షణంలో ఏ ప్రమాదం వస్తుందో తెలియక ఏళ్లుగా ఎదురు చూస్తున్నామని మొర పెట్టుకున్నారు. వారి సమస్యలు, పడుతున్న ఇబ్బందులు తెలుసుకుని ఎల్లాపురం గ్రామస్థులను అక్కడి నుంచి ఖాళీ చేయించి, సురక్షిత ప్రాంతంలో ఇంటి స్థలం, ఇందిరమ్మ ఇళ్ళు మంజూరు చేయించి వారి సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపిస్తానని ఎమ్మెల్యే హామీ ఇవ్వడం తో గ్రామస్థులు ఆనందం, హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు గొగ్గల రామకృష్ణ, గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కొమరం శ్రీను, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



# ఆ రికార్డును అందుకోబోతున్న ఏకైక డైరెక్టర్!

టాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర నవ్వుల సందడిని, మాస్ హంగామాను కలిపి అందించడంలో డైరెక్టర్ అనిల్ రావిపూడి రూటే వేరు. టాలీవుడ్ బాక్సాఫీస్ దగ్గర నవ్వుల సందడిని, మాస్ హంగామాను కలిపి అందించడంలో డైరెక్టర్ అనిల్ రావిపూడి రూటే వేరు. ఇప్పటికే మెగాస్టార్ చిరంజీవి, నందమూరి బాలకృష్ణ, విక్టరీ వెంకటేష్ వంటి అగ్ర హీరోలకు బ్లాక్ బస్టర్ హిట్స్ అందించిన అనిల్.. ఇప్పుడు తన ఫోకస్ కింగ్ నాగార్జునపై పెట్టారు. ఒకే తరం నాటి నలుగురు టాప్ హీరోలను డైరెక్ట్ చేసిన అరుదైన దర్శకుడిగా అనిల్ రావిపూడి రికార్డు సృష్టించబోతున్నారు. దీనిపై ఆయన తాజాగా ఇచ్చిన క్లారిటీ ఇప్పుడు వైరల్ అవుతోంది. ఆ విశేషాలు చూద్దాం.. 'అదే నా బెస్ట్' నలుగురు దిగ్గజాలు.. ఒకే ఒక దర్శకుడు: తెలుగు సినీ పరిశ్రమను దశాబ్దాలుగా ఏలుతున్న నలుగురు పిల్లర్స్ అంటే చిరంజీవి, బాలకృష్ణ, వెంకటేష్, నాగార్జున అని అందరికీ తెలుసు. అయితే, ఇప్పటి తరం దర్శకులలో ఈ నలుగురితో సినిమాలు చేయడం అనేది మామూలు విషయం కాదు. తాజాగా ఓ టాక్ షోలో పాల్గొన్న అనిల్ రావిపూడి.. ఇప్పటికే తాను ముగ్గురు సీనియర్ స్టార్లతో హిట్లు కొట్టానని, త్వరలోనే నాగార్జున గారితో కూడా సినిమా చేయబోతున్నానని ప్రకటించారు. దీంతో ఈ 'రేర్ ఫీట్' సాధించబోతున్న డైరెక్టర్ గా అనిల్ వార్తల్లో నిలిచారు. ఆ ముగ్గురితో ఆల్రెడీ హిట్లు.. ఇక నాగ్ మిగిలారు: అనిల్ రావిపూడి ఇప్పటికే బాలకృష్ణతో 'భగవంత్ కేసరి' లాంటి ఎమోషనల్ హిట్ ఇచ్చారు. మెగాస్టార్ చిరంజీవి తో మన శంకర వర ప్రసాద్ గా హిట్ ఇచ్చారు. ఇక విక్టరీ వెంకటేష్, తో గత ఏడాది సంక్రాంతికి వస్తున్నాంతో సూపర్ హిట్ అందుకున్నారు.ఇక ఇప్పుడు మరోసారి వెంకటేష్, కళ్యాణ్ రామ్ తో మల్టీ స్టారర్ మూవీ చేస్తున్నారు. ఇక ఇప్పుడు నాగార్జునతో చేయబోయే సినిమా పట్టాలెక్కితే.. టాలీవుడ్ లో ఒకే జనరేషన్ కి చెందిన నలుగురు టాప్ హీరోలను డైరెక్ట్ చేసిన వ్యక్తిగా అనిల్ రావిపూడి పేరు చరిత్రలో నిలిచిపోవడం ఖాయం. సీనియర్ నటి రాధా సమక్షంలో అనిల్ ఈ విషయాన్ని స్వయంగా వెల్లడించడం విశేషం. ఫ్యాన్స్ కోరిక.. మళ్ళీ ఆ 'హలో బ్రదర్' మ్యాజిక్: ఈ వార్త బయటకు రావడంతో అక్కినేని అభిమానులు పండగ చేసుకుంటున్నారు. నాగార్జునలోని కామెడీ టైమింగ్ ను, మాస్ యాటిట్యూడ్ ను అనిల్ రావిపూడి మాత్రమే పర్ఫెక్ట్ గా వాడుకోగలరని వారు భావిస్తున్నారు. ఇక 'హలో బ్రదర్', 'ఘరానా బుల్లోడు' వంటి సినిమాల్లో నాగార్జున ఎంత సందడి చేశారో.. మళ్ళీ అదే స్థాయి వినోదాన్ని అనిల్ సినిమాలో చూడాలని ఉందని ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా కోరుతున్నారు. వయసు పెరిగినా ఏమాత్రం క్రేజ్ తగ్గని కింగ్ నాగార్జున స్టైలిష్ యాక్టింగ్, అనిల్ రావిపూడి స్పీడ్ కలిస్తే రికార్డులు తిరగరాయాల్సిందే.



# స్నేహబంధం నుండి లైఫ్ పార్ట్‌నర్స్ వరకు!

కొన్ని కాంబినేషన్లు వెండితెరపైనే కాదు నిజ జీవితంలోనూ ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటాయి. అలాంటి క్రేజీ జంటల్లో విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న జోడి ప్రత్యేకంగా నిలుస్తుంది.



కొన్ని కాంబినేషన్లు వెండితెరపైనే కాదు నిజ జీవితంలోనూ ప్రేక్షకులను అమితంగా ఆకట్టుకుంటాయి. అలాంటి క్రేజీ జంటల్లో విజయ్ దేవరకొండ- రష్మిక మందన్న జోడి ప్రత్యేకంగా నిలుస్తుంది. ఇద్దరి మధ్య ఉన్న సాన్నిహిత్యం, స్నేహం గురించి గత కొన్నేళ్లుగా చిత్ర పరిశ్రమలోనూ.. సోషల్ మీడియాలోనూ అనేక రకాల ఊహాగానాలు, వార్తలు చక్కర్లు కొట్టాయి. వీటన్నింటికీ తెరదించుతూ వైవాహిక బంధంతో ఒకటి కావడం అభిమానులకు మధురమైన అనుభూతిని మిగిల్చింది. తాజాగా రష్మిక మందన్న వ్యక్తిగత జీవితం – వివాహం గురించి చేసిన ఆసక్తికర వ్యాఖ్యలు నెటిజన్లను విశేషంగా ఆకర్షిస్తున్నాయి. తన ప్రాణ స్నేహితుడైన విజయ్ దేవరకొండను వివాహం చేసుకోవడం తన జీవితంలోనే అత్యంత సంతోషకరమైన విషయమన్నారు. ఒకరినొకరు పూర్తిగా అర్థం చేసుకున్న వ్యక్తులు జీవితాంతం కలిసి ప్రయాణించడం నిజంగా అద్భుతమైన విషయమని ఆమె అభిప్రాయపడింది. ఎవరినైనా భాగస్వామిగా ఎంచుకునే ముందు వారి మధ్య పరస్పర అవగాహన, బలమైన స్నేహం ఉండటం ఎంత ముఖ్యమో ఆమె మాటలు స్పష్టం చేస్తున్నాయి.

–గీత గోవిందం–, –డియర్ కామ్రేడ్– వంటి బ్లాక్‌బస్టర్ చిత్రాలలో ఇద్దరి ఆన్‌స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో మంత్రముగ్ధులను చేసింది. అప్పట్లోనే ఇద్దరి నటన, స్క్రీన్ ప్రెజెన్స్ చూసి నిజ జీవితంలోనూ జంటగా మారితే బాగుంటుందని అభిమానులు ఆశించారు. షూటింగ్ సమయంలో ప్రారంభమైన పరిచయం.. ఆ తర్వాత కాలంలో అత్యంత బలమైన స్నేహంగా రూపాంతరం చెందింది. కెరీర్ పరంగా ఇద్దరూ ఎంతో బిజీగా ఉన్నప్పటికీ ఒకరికొకరు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ బంధాన్ని మరింత బలోపేతం చేసుకున్నారు. సెలబ్రిటీల వ్యక్తిగత జీవితాలపై మీడియా – అభిమానుల దృష్టి ఎల్లప్పుడూ ఎక్కువగా ఉంటుంది. విజయ్, రష్మికల విషయంలో కూడా డేటింగ్ రూమర్స్ పై సామాజిక మాధ్యమాలలో విపరీతమైన చర్చలు నడిచాయి. అయినా ఈ జంట ఏనాడు తమ వ్యక్తిగత విషయాలపై అనవసరమైన హడావుడి చేయకుండా ఎంతో హుందాగా వ్యవహరించారు. కెరీర్‌పై పూర్తి శ్రద్ధ పెడుతూనే.. సరైన సమయంలో తమ బంధాన్ని వివాహంతో అధికారికంగా మార్చి అందరినీ ఆశ్చర్యప బరిచారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో వారు చూపిన పరిణతి ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తుంది. విజయ్ దేవరకొండ, రష్మిక మందన్న ప్రస్తుతం సౌత్ చిత్ర పరిశ్రమలోనే కాకుండా పాన్–ఇండియా స్థాయిలో తమదైన ముద్ర వేస్తూ దూసుకుపోతున్నారు. ఒకే రంగంలో ఉంటూ ఒకరి ఎదుగుదలను మరొకరు ప్రోత్సహిం చుకోవడం వీరి బంధంలో ఉన్న గొప్ప ప్రత్యేకత. వృత్తిపరమైన సవాళ్లను, ఒత్తిడిని సులభంగా పంచుకోవడానికి తన బెస్ట్ ఫ్రెండ్ భర్తగా దొరకడం వల్ల జీవితంలో సరికొత్త ఉత్సాహం వచ్చిందని రష్మిక పంచుకున్న భావాలు సెలబ్రిటీల వైవాహిక జీవితంలోని ప్రాధాన్యతను తెలియజేస్తున్నాయి.రీల్ లైఫ్ హిట్ పెయిర్ రియల్ లైఫ్ కపుల్‌గా మారడం అనేది టాలీవుడ్‌లోనే అత్యంత క్రేజీ పరిణామాలలో ఒకటిగా నిలిచిపోతుంది. స్నేహమే పునాదిగా ఏర్పడిన ఈ వైవాహిక బంధం సుదీర్ఘ కాలం పాటు ఎంతో సంతోషంగా సాగాలని పరిశ్రమ వర్గాలతో పాటు మిలియన్ల మంది అభిమానులు ఆకాంక్షిస్తున్నారు.

# ఆ మూవీతో సమంత స్పెషల్ బాండ్.. 'అదే నా బెస్ట్'



టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత చాలా కాలం తర్వాత 'మా ఇంటి బంగారం' సినిమాతో మన ముందుకు రాబోతున్నారు.టాలీవుడ్ స్టార్ హీరోయిన్ సమంత చాలా కాలం తర్వాత 'మా ఇంటి బంగారం' సినిమాతో మన ముందుకు రాబోతున్నారు. నందిని రెడ్డి దర్శకత్వంలో వస్తున్న ఈ క్రేజీ ప్రాజెక్ట్ జూన్ 19న విడుదల కానుంది. ప్రస్తుతం ఈ సినిమా ప్రమోషన్స్ లో ఫుల్ బిజీగా గడుపుతున్న సమంత.. తాజాగా పాల్గొన్న ఒక ఇంటర్వ్యూలో తన కెరీర్, సినిమాలపై కొన్ని ఆసక్తికరమైన కామెంట్స్ చేశారు. ముఖ్యంగా తన మొదటి సినిమా 'ఏ మాయ చేసావే' పై ఆమె చూపించిన ప్రేమ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఆ వివరాలు చూద్దాం..ర్యాపిడ్ ఫైర్ రౌండ్‌లో సమంత ఇంట్రెస్టింగ్ ఆన్సర్స్: ఇక ప్రమోషన్స్ లో భాగంగా జరిగిన ఒక ఇంటర్వ్యూలో సమంతకు కొన్ని క్రేజీ ప్రశ్నలు ఎదురయ్యాయి. ర్యాపిడ్ ఫైర్ రౌండ్‌లో ఆమె నటించిన హిట్ సినిమాలలో ఒకదాన్ని ఎంచుకోమని అడిగారు. ముందుగా 'ఏ మాయ చేసావే' లేదా 'ఈగ' అని అడగగా.. సమంత ఏమాత్రం ఆలోచించకుండా 'ఏ మాయ చేసావే' వైపే మొగ్గు చూపారు. ఆ సినిమానే తనకు కెరీర్ ఇచ్చిందని, అది లేకపోతే 'ఈగ' లాంటి పెద్ద ప్రాజెక్టులు వచ్చేవి కావని క్లారిటీ ఇచ్చారు. 'రంగస్థలం', 'ఓ బేబీ'లకే ఓటు వేసిన సామ్: ప్రశ్నలు కొనసాగుతూ.. 'ఓ బేబీ' లేదా 'అ ఆ' అని అడగగా ఆమె 'ఓ బేబీ'ని ఎంచుకున్నారు. అలాగే లేడీ ఓరియెంటెడ్ ఫిల్మ్ 'యశోద' లేదా 'రంగస్థలం' లలో దేన్ని ఇష్టపడతారని అడిగితే.. మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ సరసన నటించిన 'రంగస్థలం' చిత్రానికే సమంత ఓటు వేశారు. ఇక వెబ్ సిరీస్ ల విషయానికి వస్తే 'సిటాడెల్' కంటే 'ది ఫ్యామిలీ మ్యాన్' వైపే మొగ్గు చూపారు. 'ఫ్యామిలీ మ్యాన్' ని కాదని మళ్ళీ 'ఏ మాయ చేసావే':ాశ్రీంశీ =ఘు – అఖిల్ 'లెనిన్'.. డిస్ట్రిబ్యూటర్ల నమ్మకం ఎలా ఉందంటే? అయితే అసలైన ట్విస్ట్ చివర్లో ఎదురైంది. సమంతకు భారీ గుర్తింపు తెచ్చిన 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్ లేదా ఆమె మొదటి చిత్రం 'ఏ మాయ చేసావే' లో ఏది బెస్ట్ అని హోస్ట్ అడిగారు. దానికి కూడా సమంత 'ఏ మాయ చేసావే' సినిమానే ఎంచుకున్నారు. "ఆ సినిమా లేకపోతే ఈ రోజు నేను ఇక్కడ ఉండేదాన్ని కాదు, అది నా జీవితాన్ని మార్చేసింది" అంటూ తన డెబ్యూ మూవీపై ఉన్న స్పెషల్ బాండ్ ను బయటపెట్టారు. నెట్టింట తెగ వైరల్ అవుతున్న వీడియో: సమంత చేసిన ఈ వ్యాఖ్యలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా చక్కర్లు కొడుతున్నాయి. దీనికి ఒక ముఖ్యమైన కారణం కూడా ఉంది. 'ది ఫ్యామిలీ మ్యాన్' సిరీస్‌కు సమంత భర్త రాజ్ నిడిమోరు దర్శకుడు కాగా.. 'ఏ మాయ చేసావే' సినిమాలో ఆమె మాజీ భర్త నాగచైతన్య హీరోగా నటించారు. అయినప్పటికీ, సమంత వ్యక్తిగత విషయాలను పక్కన పెట్టి.. తన సినీ ప్రయాణానికి పునాది వేసిన మొదటి చిత్రానికే పెద్ద పీట వేయడం నెటిజన్ల మనసులను గెలుచుకుంటోంది... చివరగా చెప్పాలంటే, ఎంత ఎదిగినా ఒదిగి ఉండడం అంటే ఇదేనేమో. సమంత నేడు పాన్-ఇండియా స్టార్‌గా ఎంతటి గుర్తింపు తెచ్చుకున్నా.. తనను ఇండస్ట్రీకి పరిచయం చేసిన మొదటి సినిమాను, ఆ పాత్రను గుండెల్లో దాచుకుందని ఈ ఇంటర్వ్యూతో ప్రూవ్ అయింది. మరి జూన్ 19న రాబోతున్న 'మా ఇంటి బంగారం' సినిమాతో సమంత ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేయబోతుందో చూడాలి!

# మరోసారి మహేష్ సందీప్ మూవీ పై రూమర్..

## చక్కర్లు కొడుతున్న కాంబినేషన్ న్యూస్..!



సూపర్‌స్టార్ మహేష్ బాబు, సంచలన దర్శకుడు సందీప్ రెడ్డి వంగా కాంబినేషన్‌లో ఒక సినిమా రాబోతోందంటూ గత కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ 'ఏషియన్ సినిమాస్' బ్యానర్‌పై ఈ క్రేజీ ప్రాజెక్ట్ సెట్స్ పైకి వెళ్లనుందని ఇండస్ట్రీ వర్గాల్లో టాక్ నడుస్తోంది. మహేష్ బాబు ప్రస్తుతం ఉన్న 'వారణాసి', సందీప్ వంగా కమిట్ అయిన ప్రాజెక్టు పూర్తయిన తర్వాత ఈ కాంబో సెట్ అయ్యే అవకాశం ఉందంటూ అభిమానులు ఆశగా ఎదురుచూస్తున్నారు.నిజానికి వీరిద్దరి కలయికలో సినిమా రావడం ఇదే మొదటి ఆలోచన ఏమీ కాదు. గతంలోనే ఏషియన్ సినిమాస్ నిర్మాణంలోనే మహేష్, సందీప్ వంగా కలిసి 'డెవిల్' అనే సినిమా చేయాల్సి ఉంది. ఆ సమయంలో ఇద్దరికీ ఈ నిర్మాణ సంస్థ అడ్వాన్స్‌లు కూడా ఇచ్చినట్లు సమాచారం. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ ప్రాజెక్ట్ కార్యరూపం దాల్చలేదు. అప్పటినుంచి ఈ ఇద్దరి కాంబినేషన్ కోసం టాలీవుడ్ ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తూనే ఉన్నారు.అయితే, ప్రస్తుతానికి ఈ సినిమాకు సంబంధించి ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఏషియన్ సినిమాస్ ఇద్దరికీ అడ్వాన్స్‌లు ఇచ్చిన మాట వాస్తవమే అయినప్పటికీ, మహేష్ 'వారణాసి' చిత్రం ముగిసిన తర్వాతే ఈ ప్రాజెక్ట్‌పై ఒక స్పష్టత వచ్చే అవకాశం ఉంది. మరి నిజంగానే ఈ కాంబో సెట్ అయ్యే న్యూస్ ఎప్పుడు వస్తుందో చూడాలి.

# సెకండ్ ఇన్నింగ్స్ లో కాజల్ స్పీడ్ మామూలుగా లేదుగా..!

టాలీవుడ్ చందమామ కాజల్ అగర్వాల్ తన సెకండ్ ఇన్నింగ్స్‌లో రూట్ మార్చింది. గ్లామర్ పాత్రలకు గుడ్ బై చెప్పేసి, పవర్‌ఫుల్ అండ్ ఛాలెంజింగ్ రోల్స్‌పై కన్నేసింది. ఈ క్రమంలోనే 'స్వామి రారా' ఫేమ్ సుధీర్ వర్మ దర్శకత్వంలో ఆమె నటించిన 'విశాఖ' వెబ్ సిరీస్‌తో ఇప్పుడు ఓటీటీ వరల్డ్‌లోకి అడుగుపెట్టేందుకు సిద్ధమైంది. ఈ సిరీస్‌లో కాజల్ ఒకేసారి రెండు భిన్నమైన షేడ్స్ ఉన్న పాత్రల్లో కనిపించనుండటం విశేషం. ఒకవైపు అమాయకమైన గృహిణిగా నటిస్తూనే, మరోవైపు గన్ పట్టిన 'లేడీ డాన్'గా యాక్షన్ మోడ్‌లో అదరగొట్టనుంది.



సుస్మితా సేన్ సూపర్ హిట్ సిరీస్ 'ఆర్య' తరహాలోనే ఈ 'విశాఖ' కూడా మైండ్ బ్లోయింగ్ యాక్షన్ డ్రామాగా సాగుతుందని ఇండస్ట్రీ టాక్.ఇప్పటికే షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ సిరీస్.. జూలై లేదా ఆగస్టులో 'జియో హాట్‌స్టార్' ద్వారా స్ట్రీమింగ్ కానుంది. ఒక పక్క ఈ వెబ్ సిరీస్ చేస్తూనే, మరోపక్క బాలకృష్ణ -- గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో వస్తున్న క్రేజీ మూవీలోనూ కాజల్ మెయిన్ లీడ్‌గా నటిస్తోంది. అటు సినిమాలు, ఇటు ఓటీటీ ప్రాజెక్టులతో ఈ యాక్షన్ క్వీన్ టాలీవుడ్‌లో మళ్లీ బిజీగా మారిపోయింది.

# పాత్ర భయంతో పడక గది షేర్ చేసుకోని భార్య!



నటన అంటే కెమెరా ముందు రంగులు వేసుకోవడం మాత్రమే కాదు. కొన్నిసార్లు అది నటుడి ఆత్మను.. వారి వ్యక్తిత్వాన్ని కూడా ప్రభావితం చేస్తుంది.నటన అంటే కెమెరా ముందు రంగులు వేసుకోవడం మాత్రమే కాదు. కొన్నిసార్లు అది నటుడి ఆత్మను.. వారి వ్యక్తిత్వాన్ని కూడా ప్రభావితం చేస్తుంది. ముఖ్యంగా సైకోపాత్ .. విలన్ పాత్రలు పోషించేటప్పుడు నటులు ఆ పాత్రల్లో ఎంతగా లీనమైపోతారంటే? ఆ నలుపుదనం వారిని షూటింగ్ ముగిసిన తర్వాత కూడా వెంటాడుతుంది. బాలీవుడ్ నటుడు అక్షయ్ ఓబెరాయ్ ఇటీవల పంచుకున్న విషయాలు వృత్తిపరమైన సవాళ్లను ఎలా ప్రతిబిం బిస్తున్నాయన్నది పంచుకున్నారు. నటుడిగా విలక్షణ పాత్రలతో గుర్తింపు తెచ్చుకున్న వివేక్ వెండితెరపై.. ఓటీటీలో భయంకరమైన పాత్రలను పోషించినప్పుడు ఎదురయ్యే మానసిక ఒత్తిడి గురించి మాట్లాడారుఅక్షయ్ ఓబెరాయ్ కెరీర్‌లో అత్యంత ప్రభావవంతమైన – సవాలుతో కూడిన పాత్రల్లో –ఫ్లెష్– వెబ్ సిరీస్‌లోని హ్యూమన్ ట్రాఫికింగ్ కింగ్‌పిన్ తాజ్ పాత్ర ఒకటి. మానవ అక్రమ రవాణా నేపథ్యంలో సాగే ఈ సిరీస్‌లో ఆయన అత్యంత క్రూరమైన, రాక్షసత్వంతో కూడిన నైజం ఉన్న వ్యక్తిగా కనిపించారు. ఈ పాత్ర కోసం అక్షయ్ శారీరకంగా, మానసికంగా ఎంతో కష్టపడ్డారు. ఆ పాత్రలో ఉన్న క్రూరత్వాన్ని తెరపై పండించడానికి ఆయన చేసిన ప్రయత్నం ఎంతగా సఫలమైందంటే? చూసే ప్రేక్షకులతో పాటు కుటుంబ సభ్యుల్లో కూడా ఒక రకమైన భయాన్ని కలిగించింది. ఈ పాత్ర తీవ్రత ఎంతవరకు వెళ్ళిందంటే? ఫ్లెష్ సిరీస్ చూసిన తర్వాత అక్షయ్ భార్య ఆయనతో పడకగదిని పంచుకోవడానికి కూడా నిరాకరించిందని స్వయంగా వెల్లడించారు. తెరపై ఆయన ప్రదర్శించిన క్రూరత్వం ఆమెను ఎంతగానో కలచివేసిందని.. తన భర్తలోనే ఇంతటి భయంకరమైన నటుడు ఉన్నాడా? అనే భయం ఆమెలో కలిగిందని పేర్కొన్నారు. ఒక నటుడికి లభించే అతిపెద్ద ప్రశంస ఇదే అయినా? వ్యక్తిగత జీవితంలో ఇలాంటి ప్రతిచర్యలు ఎదురైనప్పుడు అది వింతైన ఇబ్బందికరమైన పరిస్థితిని సృష్టిస్తుంది. మెథడ్ యాక్టింగ్ పాత్రల్లో పూర్తిగా మునిగిపోవడం వల్ల నటులు ఆయా క్యారెక్టర్ల మానసిక స్థితిని తమ నిజ జీవితంలోకి కూడా తీసుకువచ్చే ప్రమాదం ఉంది. షూటింగ్ సమయంలో రోజంతా నెగెటివ్ ఆలోచనలు, క్రూరమైన ప్రవర్తనను ప్రదర్శించడం వల్ల, ప్యాకప్ చెప్పిన తర్వాత కూడా సాధారణ స్థితికి రావడానికి సమయం పడుతుంది. అక్షయ్ ఓబెరాయ్ విషయంలో కూడా ఇదే జరిగింది. భార్య ఇచ్చిన ఆ స్పందన తనకు నటుడిగా సంతోషాన్ని ఇచ్చినప్పటికీ ఆ పాత్ర నుండి బయటపడి మళ్లీ సాధారణ భర్తగా, తండ్రిగా మారడం ఎంత కష్టంతో కూడుకున్నదో వివరించారు. ఇలాంటి సవాలుతో కూడిన పాత్రలను సమర్థవంతంగా పోషించడం వల్లే అక్షయ్ ఓబెరాయ్‌కు పరిశ్రమలో ప్రత్యేకమైన స్థానం లభించింది.

Published & Owned by CHERUKU UPENDAR on behalf of HAMSA PUBLICATIONS,Pulblished at H.No:7-83/2, HANUMAN NAGAR COLONY, KUNTLOOR,ABDULLAPURMET MANDAL,Hayanthnagar,Rangareddy District/Hyderabad City,Telangana-Pin:501505. Printed by RATNA GRAPHICS at H.No.2-3-703/7,Tirumala Nagar Colony,Police Lane,Amberpet, Hyderabad-500 013 Telangana.Editor: CHERUKU UPENDAR E-mail:prabhathasuryudueditor@gmail.com PRGI Reg No:TGTEL/25/A0555